THARANGALU DAILY NEWS
శుక్రవారం, 15 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి 240 గ్రాముల వెండి పూలమాల బహుకరణ

- ఆలయ శాశ్వత చైర్మన్- గొల్లపూడి సుబ్బారావు



**ఖానాపురం, మే :14, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి ( తరంగాలు)**

ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి మండల కేంద్రానికి చెందిన కరెంట్ డిపార్ట్మెంట్ సీనియర్ ఇన్స్పెక్టర్ నాగయ్య- శారద దంపతుల కుమార్తె బోడ వినీషా - మహేష్ దంపతులు( 240 గ్రాముల ) వెండి పూల మాలను ఆలయ శాశ్వత చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు, స్థానిక సర్పంచ్ దాసరి రమేష్ సమక్షంలో అర్చకులు నితీష్ శాస్త్రి కి అందజేశారు. అనంతరం అర్చకులు వెండి పూలమాలను బహుకరించిన వినీషా - మహేష్ దంపతులకు వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే రాజశేఖర్, మచ్చిక శ్రీకాంత్, కామిశెట్టి సుధీర్, భూషణ బోయిన శ్రవణ్, రాగం సతీష్, భూషణ బోయిన నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాది శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ - వేములపల్లి ప్రకాష్ రావు





**ఖానాపురం, మే :14, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి ( తరంగాలు)**

ఖానాపురం మండల కేంద్రానికి చెందిన జక్కుల కోమల - కొమురయ్య ల కుమారుడు రాకేష్ యాదవ్- నాగరాణి లా వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం మండలం పరిధిలోని గొల్లగూడెం తండా గ్రామానికి చెందిన మూడు లలిత - నర్సింహా ల కుమార్తె జయంతి- దేవేందర్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, నూనెల కుమారస్వామి యాదవ్, పాత్రికేయులు బుడిగ మల్లేష్, ఉప్పు వెంకటేశ్వర్లు, ఫరీద్, వల్లభనేని కిరణ్, గ్రామస్తులు భూక్య రాము, రమేష్, పోష బోయిన సతీష్, భూక్య దోలి నాయక్, మూడు బాలకృష్ణ, రాగం ఐలయ్య, రాము, తేజావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.

## విలేకరుల రెండు పడకల ఇళ్ల కోసం రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రం

- విలేకరుల సంక్షేమానికి కృషి చేస్తానన్న రాజ్యసభ సభ్యులు
- సానుకూలంగా స్పందించిన రాజ్య సభ సభ్యుడు



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే. 14, తరంగాలు:**

కేసముద్రం మండల విలేకరులు ఈరోజు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసి రెండు పడకల ఇళ్ల కోసం వినతి పత్రం అందజేశారు.అర్పణపల్లి గ్రామ పర్యటనకు వచ్చిన ఎంపీ నరేందర్ రెడ్డిని కలిసిన ప్రెస్ క్లబ్ సమాజంలో జరిగే మంచి చెడులను ప్రజలకు చేరవేస్తూ అనునిత్యం పని చేస్తున్న మాకు సొంత ఇల్లు లేదు. ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు పడకల ఇళ్ల పథకంలో విలేకరులకు కూడా అవకాశం కల్పించాలి. మా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇళ్లు మంజూరు చేయించాలి అని కోరారు.వినతి పత్రాన్ని స్వీకరించిన ఎంపీ నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న విలేకరుల సేవలు వెలకట్టలేనివి. మీ సమస్య నా దృష్టికి వచ్చింది. విలేకరులకు రెండు పడకల ఇళ్లు మంజూరు చేయించేందుకు నా వంతు కృషి చేస్తాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి అర్హులైన ప్రతి విలేకరికి ఇల్లు వచ్చేలా చూస్తాను అని హామీ ఇచ్చారు.ఎంపీ స్పందనపై విలేకరులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ గంధసిరి యాకన్నా చాగంటి శ్రీనివాస్ విక్రమ్ మహేందర్ ఉమేష్ జున్ను శ్రీనివాస్ సతీష్ పత్రికలు విలేకరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య







### బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ - చరణ్ సింగ్

**ఖానాపురం, మే :14, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి( తరంగాలు)**

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎంఈఓ చరణ్ సింగ్ అన్నారు. ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశానికి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట ద్వారా విద్యార్థుల నమోదు పెంచాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని చరణ్ సింగ్ కోరారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ స్కూల్లో కంటే ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ఫీజుల భారం లేకుండా, పౌష్టిక మధ్యాహ్న భోజనం, రాగి జావ, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించామని, వచ్చే విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామన్నారు.

అనంతరం మనుబోతుల గడ్డ గ్రామంలోని భవిత కేంద్రం ను సందర్శించారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వ భవిత కేంద్రాలను ఏర్పాటు చేసిందని, దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధరావుపేట లో ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. అనంతరం మండల మహిళా సంఘం వార్షిక సమావేశంలో ఎంఈఓ హాజరై మాట్లాడుతూ బడిబాట, విద్యా వారోత్సవాల కార్యక్రమాలను, ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలని, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాం మరియు అన్ని రకాల సదుపాయాలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. కేవలం విద్య మాత్రమే కాకుండా వేసవి సెలవుల్లో విద్యార్థుల అభిరుచి, ఆసక్తి మేరకు సంగీతం, ఆటపాటలు నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం లు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## విద్యా సంస్థల పటిష్టతకే విద్య వారోత్సవాలు: మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,





**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే. 14, తరంగాలు:**

విద్యాసంస్థల అభివృద్ధి పటిష్టత కోసం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గంట సంజీవరెడ్డి. అన్నారు పట్టణంలో, గ్రామీణ ప్రాంతంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా కల్వల్ల మోడల్ స్కూల్ , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పర్మినవీన్ ఆధ్వర్యంలో,విద్య వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచి వేల్పు కొండ సుజాత మాట్లాడుతూ.. ప్రజా పాలనలో అన్ని రంగాలలో కంటే విద్యారంగానికి ఎక్కువ ప్రాధాన్య తీస్తున్నట్లు తెలిపారు. . విద్యసంస్థల అభివృద్ధికి తోడ్పాటు అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని , వార్డు సభ్యులు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం బడి మానేసిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ కార్యక్రమం మంచి ఉద్దేశంతో విద్యార్థులకు విద్యను అభ్యసించే వీలుగా ఉంటుందని వార్డు సభ్యులు కొనియాడారు, ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఈదమ్మ తల్లి ఆశీస్సులు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలి



- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**కల్వకుర్తి.మే14. తరంగాలు ప్రతినిధి**

కడ్తాల్ మండలం న్యామంతా పూర్ గ్రామంలో ఈదమ్మ బోనాల పండుగ ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి బోనాలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పాల్గొనడం జరిగింది. న్యామంత పూర్ గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే గారికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఆలయకమిటీసభ్యులు,న్యామంతా పూర్ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈదమ్మ అమ్మవారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు అందజేశారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యేజైపాల్ యాదవ్ భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బొప్పిడి గోపాల్ నరసింహ గౌడ్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి సులోచన సాయిలు మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్ సత్యనారాయణ నాయకులు కృష్ణయ్య వెంకటేష్ పర్వతాలు సత్యం చందు నాగేష్ నరసింహ స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘం పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## “కూనూరు ఉన్నత పాఠశాలలో బడిబాట ర్యాలీ, తల్లిదండ్రుల సమావేశం”

**జఫర్గడ్ ప్రతినిధి, మే 14,(తరంగాలు)**: విద్య వారోత్సవాల్లో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల




చేత బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదనంతరం ఉదయం 9 గంటలకు పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించినట్లు హెడ్మాస్టర్ మహమ్మద్ తెలిపారు.

కార్యక్రమానికి కూనూరు గ్రామ సర్పంచ్ కాటం దేవేంద్ర-మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలోనే విద్య నభ్యసించాలని,ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుంది అని పేరెంట్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఉన్నత విద్యనభ్యసించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు సకల సౌకర్యాలు కలిగిన మన కూనూరు ప్రభుత్వ పాఠశాలలు కనుక పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని తల్లిదండ్రులు ఆర్థిక భారాన్ని అధిగమించాలని తద్వారా నాణ్యమైన విద్యను పిల్లలకు అందించి ఆదర్శంగా నిలవాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఉద్దేశించి సర్పంచ్ కాటం దేవేంద్ర - మల్లారెడ్డి మాట్లాడారు.పాఠశాల శాశ్వత ధాత శ్రేయోభిలాషి కాటం రాజిరెడ్డి మాట్లాడుతూ ఎల్లవేళలా ఉభయ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలలను అన్ని విధాల ప్రక్షాళన చేసి అభివృద్ధి పథంలో నడిపించాలని హెడ్మాస్టర్ ఉపాధ్యాయులను దేశించి మాట్లాడారు.హెడ్మాస్టర్ పర్వాజ్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి నాణ్యమైన విద్యను బోధించడానికి సిద్ధంగా ఉన్నామని కనుక తల్లిదండ్రులు మాపై విశ్వాసంతో మీ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని వారిని కోరారు.కార్యక్రమంలో భాగంగా బడిబాట కరపత్రం సర్పంచ్ కాటం దేవేంద్ర- మల్లారెడ్డి, కాటం రాజిరెడ్డి, పూర్వ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు ఎల్లాచారి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ జఫర్గడ్ మండల అధ్యక్షులు పల్లె రాజిరెడ్డి, చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామమూర్తి,కవిత, సుచరిత, సురేందర్,ఫిజికల్ డైరెక్టర్ సాయికుమార్, శ్రీనివాస్, వాలీబాల్ ఇన్స్ట్రక్టర్ చందా సాంబరాజు, డ్రాయింగ్ టీచర్ విజయ్ కుమార్, అటెండర్ సర్దార్ జి,పేరెంట్స్, విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేసినట్లు హెడ్మాస్టర్ మహమ్మద్ పర్వాజ్ పేర్కొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతివిద్యార్థులకు ఘన సన్మానం

### రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్

**కల్వకుర్తి. మే 14 తరంగాలు ప్రతినిధి**



తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలోని 2026 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు 10 ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా ఈరోజు గ్రామ సర్పంచ్ వట్టెలనిర్మల శ్రీశైలం యాదవ్ విద్యార్థులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం శుభప్రదమైన విషయమని వారు తెలిపారు విద్యార్థులు ఇష్టపడి చదువుతూ మరిన్ని విజయాలు సాధించాలని, తల్లి దండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. విద్య ద్వారా పేదరిక నిర్మూలన సాద్యం అవుతుదన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ప్రాథమిక పాఠశాల పధానోపాధ్యాయులు భాస్కర్,పావనిఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,కృష్ణ మోహన్,పద్మనాభచారి,అంగన్వాడిఉపాధ్యాయురాలు పద్మ,లక్ష్మీదేవి, ఆయాలు తదితరులు ఉన్నారు.

## కేడీ ట్రైలర్ విడుదల

ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ’కేడీ: ది డెవిల్’ మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ’ఇది అంతం కాదు.. ఆరంభం’ అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

## మైసా కోసం ర ష్మిక ప్రత్యేక ట్రైనింగ్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా ’మైసా’పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. ’మైసా’ సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు.

# సభ్యత్వం లేని వ్యక్తులకు, వలస వాదులకు పార్టీ బాద్యత గల నామినేట్ పదవులా

### కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ పోశం వెంకటేశం

**ఇల్లందు ప్రతినిధి మే 14,( తరంగాలు):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నామినేట్ పదవులు కాంగ్రెస్ పార్టీ వలస వాదులకు, కనీసం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం , ప్రజా మద్దత్తు, కాంగ్రెస్ కార్యకర్తల ఆమోదం లేని వ్యక్తులకు పార్టీ పదవులు కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీని ఏమి చేయదల్చు కున్నారు అని ప్రశ్నించిన మాజీ మండల ప్రెసిడెంట్ పోషం వెంకటేశ్వర్లు. కష్ట కాలంలో పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ , పార్టీ కోసం కనీసం మూడు సంవత్సరాలు పని చేసి వుండాలని చెప్పిన మాటలు నీటి మూట లేనా, అవకాశం కోసం పార్టీలు మారె స్వార్ధ పరులకు,ఊసరవెల్లులకు పార్టీ పదవులా, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న నికాసైన నాయకులని పక్కన పెట్టి, కేవలం వారి చెప్పుచేతల్లో ఉండే వారికి పదవులు కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీని ఏమి చేయదల్చుకున్నారు, ఇల్లందు ఎమ్మెల్యే తన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ కాంగ్రెస్



పార్టీని అదోగతి పాలు చేస్తు ఉంటే పార్టీ అభివృద్ధిని కాంక్షించే టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కనీసం ఆలోచన లేకుండా నియోజకవర్గం ఎమ్మెల్యే సుప్రీం అంటూ పదవులను ప్రకటించడం సిగ్గుచేటుగా ఉందన్నారు. బాధ్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవి ప్రసన్న కనుసన్ననాల్లో జరిగిందా, లేకపోతే ఎవరి ప్రోధ్బలంతో జరిగింది, కాంగ్రెస్ పార్టీ లో పైరవి కారులకి, అధికార బలం,అండ బలం, వున్నవారికే నామినేట్ పదవులా, పార్టీ ఎదుగుదల కోసం పని చేసే నికాసైన కాంగ్రెస్ వాదులు నామినేట్ పదవులకు అర్హులు కారా ...? రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని కోరుకున్నట్టుగా లేదు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జిల్లా మంత్రులు ఆదేశాల మేరకు జరిగి ఉంటుంది అనే అనుమానం లేకపోలేదు, మీ పదవులు మా లాంటి కార్యకర్తల బిక్ష అని మరచి పోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అగ్రహా, ఆవేశాలకు గురి కాక తప్పదు అన్నారు. గత పది సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకున్న కార్యకర్తలకు, నికాసైన కాంగ్రెస్ వాధులకు మీరిచ్చే బహుమతి ఇదేనా.....? ఏ నోటితోటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కలలు కన్నామో అదే నోటితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఎందుకు వచ్చింది అని మధన పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఏది ఏమైనా ఎవరు తీసుకున్న గోతిలో వాళ్ళే పడ్డట్టు, ఏనుగు తన నెత్తిన తానే మన్ను పోసుకున్నట్టు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కూడా ఇంతేనెమో అంటూ ఒక ప్రకటనలో తెలిపారు.

# బండి సంజయ్ కుమారుడు బండి భగిరధ్ ను వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి






**సిపిఎం**

**ఇల్లందు ప్రతినిధి మే 14’( తరంగాలు )**: కేంద్రమంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను, వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ, పొక్సో కేసులో నిందితుడుగా ఉన్న బండి భగీరథను అరెస్టు చేయకుండా పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే అరెస్టు చేయకుండా కాలయాపన చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని, ఫోక్సో చట్టం ప్రకారం అరెస్టు చేసి, నాన్ బెలబుల్ కేసును పెట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం సరి కాదని అన్నారు. పోలీస్ అధికారులు సామాన్యుడికి ఒకలా అధికారంలో ఉన్నోడికి మరొకల చూడడం సరికాదని, తక్షణమే పోలీసులు బండి భగరిద్ ని అరెస్టు చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు, నాగరాజు,వజ్జ సురేష్, నయీమ్, నస్రీన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం

- బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్




**కల్వకుర్తి. మే 14 తరంగాలు ప్రతినిధి**

తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా బడిబాట కార్యక్రమం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలోనిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ హాజరై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో వారు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి గ్రామంలో బడిబాట కార్యక్రమం నినాదాలుచేస్తూపర్యటించారు.సందర్భంగా వారు మాట్లాడుతూబడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యతోనే ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని వారు కొనియాడారు. విద్య ద్వారా పేదరిక నిర్మూలనతో పాటు ఉన్నతశిఖరాలుఅధిరోహించవచ్చని విద్యతో సమాజంలో కీర్తి ప్రతిష్టలు పొందవచ్చని వారు తెలిపారు. నేటి సమాజంలో డబ్బుతో కొనలేనిది విద్య ఒక్కటే అని వారు సూచించారు. కాబట్టి చిన్నారులందరని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలోని తల్లిదండ్రులకు సూచించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ ఆంజనేయులు,ప్రాథమిక పాఠశాలపధానోపాధ్యాయులు భాస్కర్,పావని ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,కృష్ణ మోహన్,పద్మనాభ చారి ,వార్డు మెంబర్ దొరుబాయి లాలమ్మ జంగయ్య, అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మ,లక్ష్మీదేవి, ఆయాలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎంపీ వేం నరేందర్ రెడ్డి


- అర్పణపల్లిలో ‘బడిబాట’ పోస్టర్ ఆవిష్కరణ.. వచ్చే విద్యా సంవత్సరం నుండి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభం



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మే.14, తరంగాలు**:ప్రభుత్వ పాఠశాలల బలోపితానికి ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు యువజన సంఘాలు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి అన్నారు బడిబాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన గురువారం ఆయన కేసముద్రం మండలంలో స్వగ్రామమైన అర్పణ పల్లి లో బడిబాట పోస్ట్ అన్న ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట ప్రధాన లక్ష్యం పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం 100% నమోదు సాధించడమేనని అన్నారు ప్రభుత్వ పాఠశాలలలో అత్యుత్తమ ప్రతిభ నైపుణ్యం కలిగిన విద్యావంతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు విద్యార్థులకు ప్రభుత్వం ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు కిడ్స్ రాగిజావ బ్రేక్ఫాస్ట్ నోట్ బుక్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు వచ్చే విద్యా సంవత్సరం నుండి తెలంగాణలోని అన్ని మండల కేంద్రాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు దీంట్లో భాగంగా అన్ని పాఠశాలలో నర్సరీ నుండి పిసి వరకే కాకుండా ఉదయం విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ సాయంత్రం స్నాక్స్ బస్సు సౌకర్యం ల్యాబ్స్ విద్యార్థులకు సరిపడా గదులు భోజనశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజాప్రతినిధులు గ్రామస్తులకు విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచాలని ఆయన పేర్కొన్నారు నమోదు శాతాన్ని పెంచి బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందేలా కృషి చేయాలని పేర్కొన్నారు ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకుండా ఉండడానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆర్టిఏ నెంబర్ రావుల మురళి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ బండారు దయాకర్ ఉప్పరపల్లి కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్ హెచ్ఎంలు కాట్రగడ్డ చంద్రశేఖర్ వాసిరెడ్డి రాజశేఖర్ ఉపాధ్యాయులు తుమికి వినోద్ రాజు నెహ్రూ సంపత్ బోళ్ల సురేష్ రవీందర్ నాగయ్య ప్రవీణ్ మహేష్ సిఆర్పి మురళి తదితరులు పాల్గొన్నారు

THARANGALU DAILY NEWS
శుక్రవారం, 15 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## పిల్లల గదిలో ఏసీ ఉష్ణోగ్రత ఎంత ఉండాలో తెలుసా?



ఈ రోజుల్లో చాలా ఇళ్లలో పిల్లలు కూడా ఏసీ గదుల్లోనే నిద్రపోతున్నారు. అయితే ఏసీని సరిగ్గా వాడకపోతే, అది పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే తల్లిదండ్రులు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.

### గది ఉష్ణోగ్రత ఎంత ఉండాలి?

పిల్లల గదిలో ఉష్ణోగ్రత 23°C - 27°C మధ్య ఉండటం మంచిది. చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉంటే జలుబు, దగ్గు, అలర్జీ సమస్యలు రావచ్చు. గాలి నేరుగా తగలకుండా చూడండి. ఏసీ గాలి పిల్లలపై నేరుగా పడకూడదు. ఇది చర్మం, శ్వాసకు ఇబ్బందులు కలిగించవచ్చు.

### సరైన దుస్తులు అవసరం

పిల్లలకు తేలికైన, సౌకర్యవంతమైన బట్టలు వేయాలి. శరీరం పూర్తిగా కప్పేలా ఉండాలి. ఎప్పుడూ ఏసీ ఆన్‌లో ఉంచొద్దు. 3-4 గంటలకొకసారి ఏసీ ఆపడం మంచిది. కొంతసేపు గదిలో సహజ గాలి రావడం అవసరం. ఆస్తమా ఉన్నవారు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు, చర్మ అలర్జీలు ఉన్నవారు, జ్వరం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఈ పరిస్థితుల్లో ఉన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు ఏసీ గదిలో నిద్రపోవడం తప్పు కాదు. కానీ సరైన ఉష్ణోగ్రత, గాలి దిశ, దుస్తులు వంటి విషయాలు జాగ్రత్తగా చూసుకుంటేనే వారు ఆరోగ్యంగా ఉంటారు. చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద సమస్యలను నివారించవచ్చు.

## సాలీడు కాటు ప్రమాదకరమైందా.. సాలీడు కాటు వేస్తే ఏమవుతుంది..?



సినిమాలో పీటర్ పార్కర్ ఒక స్పైడర్ కాటు వల్ల సూపర్ పవర్స్ పొందాడు. కానీ నిజ జీవితంలో మాత్రం స్పైడర్ బైట్ ప్రమాదకరంగా మారవచ్చు. Chris Keegan అనే యూకే వ్యక్తికి జరిగిన ఘటనే దీనికి ఉదాహరణ. అతని చేతిపై ఉన్న చిన్న కాటును మొదట పట్టించుకోలేదు. తర్వాత అది ఎర్రగా మారడంతో మెడిసిన్ తీసుకున్నాడు. కానీ పరిస్థితి క్రమంగా క్షీణించడం మొదలు పెట్టింది. చేయి వాపులకు గురై, ఊదా రంగులోకి మారి, బౌలింగ్ బాల్ సైజ్‌కి చేరింది. చివరకు ఆసుపత్రికి వెళ్లగా, ఇన్ఫెక్షన్ వ్యాపించకుండా ఉండేందుకు శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. సాధారణంగా సాలీడు కాట్లు హానికరం కావు. చాలా సందర్భాల్లో వాటిని అందరూ అస్సలు గమనించకపోవచ్చు. కానీ కొందరిలో చర్మం ఎర్రబారడం, నొప్పి, వాపు, చర్మంపై పుండ్లు వంటి లక్షణాలు కనిపించవచ్చు. వైద్యుల ప్రకారం నిజంగా సాలీడు కాటు వేసిందో లేదో కచ్చితంగా చెప్పడం కూడా కష్టమని సాలీడు కాటును చూసినప్పుడే దానిని నిర్ధారించవచ్చునని వారు చెబుతున్నారు.

### కొన్ని రకాల సాలీడ్లు మాత్రమే ప్రమాదకరం..

ప్రపంచంలో కొద్ది రకాల సాలీడ్లు మాత్రమే మనుషులకు ప్రమాదకరం. వాటిలో విడో స్పైడర్, రెక్లూస్ స్పైడర్ వంటి కొన్ని జాతుల సాలీడులకు మాత్రమే మనుషులను గాయపరచగలిగేంత పెద్ద కోరలు ఉంటాయి. సాధారణ స్పైడర్ కాటు వేసిన చోట చర్మం ఎర్రగా మారడం, వాపు, దురద, నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కానీ విడో స్పైడర్ కాటు లక్షణాలు అయితే 1-3 రోజుల వరకు కనిపిస్తాయి. కాటు చుట్టూ నొప్పి, వాపు ఉంటుంది. ఇది పొట్ట, వెన్ను, ఛాతికి వ్యాపించవచ్చు. పొత్తి కడుపు బిగువుగా ఉండడం లేదా తీవ్రమైన కండరాల నొప్పులు ఉంటాయి. వాంతులు, వికారం, వణుకు, చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే సాలీడు కాటుకు చికిత్స ఎలా చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ప్రథమ చికిత్స ఇలా చేయాలి..

చాలా సందర్భాల్లో ఇంట్లోనే ఫస్ట్ ఎయిడ్‌తో చికిత్స చేయవచ్చు. సాలీడు కాటు వేసిన చోట గోరువెచ్చని నీటితో, సబ్బుతో కడగాలి. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా యాంటీ బయోటిక్ క్రీమ్ రాయాలి. కాటుకు గురైన చోట ఐస్ ప్యాక్ పెట్టి వాపు తగ్గించాలి. దురద, వాపు తగ్గేందుకు యాంటీ హిస్టమిన్ మందులు తీసుకోవచ్చు. నొప్పి ఉంటే ఐబుప్రోఫెన్ లేదా పారాసిటమాల్ తీసుకోవచ్చు. అయితే కొన్ని సందర్భాల్లో స్పైడర్ కాటు తీవ్రమవుతుంది. కాటు వేసిన చోట సమస్యలు తలెత్తుతాయి. బ్రౌన్ రెక్లూస్ సాలీడు కాటు వల్ల కణజాల క్షయం చెందిన గాయాలు సాధారణంగా కనబడతాయి. చర్మ కణజాలం నశిస్తుంది. పుండ్లు, బొబ్బలు రావడం జరుగుతుంది. ఇవి నెమ్మదిగా మానిపోవడం, మచ్చలు పడటం కూడా జరుగుతుంది.

### ఈ లక్షణాలు కనిపిస్తే అలర్ట్ అవ్వాలి..

కాటు వేసిన చోట ఎరుపు చీము లేదా పసుపు రంగు స్రావం కనిపిస్తే ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అత్యల్ప సందర్భాల్లో ప్రమాదకరమైన స్పైడర్ కాటు చిన్నారులకు ప్రాణాపాయం కలిగించవచ్చునని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా స్పైడర్ కాట్లు చిన్నవే అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో అవి తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు దారి తీస్తాయి. కనుక కాటు వేసిన చోట వాపు పెరగడం, నొప్పి ఎక్కువవడం, రంగు మారడం వంటి లక్షణాలను గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. సాలీడు కాటును అన్నిసార్లు తేలికగా తీసుకోకూడదు. చిన్న సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయకూడదని, సమయానికి చికిత్స తీసుకుంటే పెద్ద ప్రమాదాన్ని నివారించవచ్చునని వైద్యులు చెబుతున్నారు.

# ఆమనగల్లులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ




- **మహిళలకు భద్రత కల్పించలేని ప్రభుత్వం గద్దె దిగాలి**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మైనర్ బాలికను లైంగికంగా వేధింపులకు గురిచేసిన కేసులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు ఆమనగల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆమనగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ కౌన్సిలర్ లు ప్రజలు వేలాదిమంది మహిళలతో కలిసి పెద్ద ఎత్తున హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి గుండా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్ బాలికను వేధించిన బండి భగీరత్ ను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. సామాన్యులకు ఓ న్యాయం రాజకీయ అండతో పలుకుబడి కలిగిన ప్రజా ప్రతినిధులకు ఓ న్యాయమా అంటూ నినాదాలు చేశారు. బండి సంజయ్ డౌన్ డౌన్, ఆడపిల్లలకు భద్రత కల్పించని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే క్షమాపణ చెప్పి కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎనుముల రమేష్, ఎంగలి భాగ్యలక్ష్మి, నాగిళ్ల జగన్, పుల్లారెడ్డి అనూష, వీరయ్య, నాయకులు సయ్యద్ ఖలీల్, సైదులు గౌడ్, అమృతం పాండు, సతీష్, శ్రీను, జంతుక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# జూన్ 1 నుంచి ఏబీఏఎస్ హాజరు తప్పనిసరి



- **సాధారణ ప్రసవాల పెంపుపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి**
- **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**

**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మే 14**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యాధికారుల జూమ్ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జూన్ 1వ తేదీ నుంచి ఉద్యోగుల జీతాలను ఏబీఏఎస్ హాజరు ఆధారంగానే చెల్లించాలని స్పష్టం చేశారు. జీతాల బిల్లులకు ఏబీఏఎస్ హాజరు వివరాలు తప్పనిసరిగా జతచేయాలని, జిల్లా వైద్యాధికారి అనుమతి అనంతరమే బిల్లులు సమర్పించాలని ఆదేశించారు.వైద్యాధికారుల అనుమతి లేకుండా ఎవరూ సెలవులు తీసుకోరాదని, మూడు రోజులకుపైగా సెలవులు ఉంటే ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. ప్రతి రోజు నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై వైద్యాధికారులు సమగ్ర పర్యవేక్షణ నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన సిబ్బందిపై బాధ్యత నిర్ణయించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సీఆర్ఎం బృందం జిల్లాలో పర్యటించి అధిక సంఖ్యలో సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నట్లు నివేదిక ఇవ్వడంతో సాధారణ ప్రసవాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో "సాధారణ ప్రసవ ప్రోత్సాహక వాట్సాప్ బృందాలు" ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలకు యోగాసనాలు, ఆరోగ్య విద్య బోధించాలని ఆదేశించారు. అవసరం లేని సిజేరియన్ ప్రసవాలను తగ్గించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల శాతం పెంచాలని సూచించారు.గర్భిణీలకు గర్భధారణ పరీక్షా శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రక్తహీనత నివారణ, పోషకాహారంపై అవగాహన కల్పించడం ద్వారా గర్భిణీలను సాధారణ ప్రసవానికి మానసికంగా సిద్ధం చేయాలని చెప్పారు. గర్భాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు.బాలల ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, వసతి గృహ విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, ఊబకాయం నివారణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆశా కార్యకర్తల హాజరు వివరాలను ప్రతి నెల నమోదు చేసి వేతన బిల్లులు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి నెల రెండో గురువారం ఉపకేంద్రాల్లో, మూడో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శ్రమదానం--పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఔషధ నిల్వలను సక్రమంగా నిర్వహిస్తూ ఏఆర్వీ, ఏఎస్వీ మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఈఎఫ్ఐ కిట్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్‌టీఐ బోర్డులు, ఎంసీపీ కార్డులు, హెచ్ఎంఐఎస్ నమోదు తదితర రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచించారు.ఈ సమావేశంలో డాక్టర్ ప్రతాప్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, నాగలక్ష్మి, రాంప్రసాద్, లీల, జానకి తదితరులు పాల్గొన్నారు.

## చర్మం యవ్వనంగా ఉండాలని వీటిని తీసుకుంటున్నారా.. అయితే జాగ్రత్త..

ఇటీవలి కాలంలో కొల్లాజెన్ సప్లిమెంట్లు చాలా ప్రాచుర్యం పొందాయని చెప్పవచ్చు. మెరిసే చర్మం, బలమైన జుట్టు, గోర్లు, కీళ్ల ఆరోగ్యం కోసం వీటిని చాలా మంది ఉపయోగిస్తున్నారు. కానీ కొల్లాజెన్ పౌడర్లు, డ్రింక్స్ లేదా క్యాప్సూల్స్ వాడే ముందు వాటి ప్రయోజనాలు, ప్రమాదాల గురించి తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. కొల్లాజెన్ అనే ప్రోటీన్ ను శరీరం సహజంగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం, ఎముకలు, టెండన్స్, కార్టిలేజ్ నిర్మాణాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకునే ముందు కొన్ని ప్రమాదాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. మెరైన్ కొల్లాజెన్ (చేపల నుండి పొందేది) తరచుగా చేపల వాసన లేదా రుచి కలిగి ఉంటుంది. ఇది చాలా మందికి ఇష్టం లేకపోవచ్చు. అలాగే కొందరికి అలర్జీ రియాక్షన్లు కూడా కలగవచ్చు.

### జీర్ణ సమస్యలు, చర్మ సమస్యలు వచ్చే అవకాశం..

వయస్సు పెరిగే కొద్దీ సహజ కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీనివల్ల ముడతలు, కీళ్ల నొప్పి, చర్మం వదులుగా అవ్వడం జరుగుతుంది. అందుకే చాలా మంది కొల్లాజెన్ సప్లిమెంట్లను ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ఇవి పూర్తిగా సురక్షితమైనవి కావని నిపుణులు చెబుతున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్లను ఉపయోగించడం ద్వారా కొన్ని సమస్యలు కూడా కలుగుతాయని వారు చెబుతున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకున్న తర్వాత కొందరికి కడుపు ఉబ్బరం, కడుపు నిండుగా అనిపించడం, హార్ట్‌బర్న్, వాంతులు వంటి సమస్యలు రావచ్చు. ఇవి సాధారణంగా తేలికపాటి సమస్యలే అయినప్పటికీ అసౌకర్యంగా ఉంటాయి. ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా కనిపించవచ్చు. కొల్లాజెన్ ఉత్పత్తులు కొందరిలో అలర్జీలను కూడా కలిగిస్తాయి. కొల్లాజెన్ సప్లిమెంట్లు సాధారణంగా జంతు ఉత్పత్తుల నుంచి తయారు అవుతాయి. ముఖ్యంగా చేపలు లేదా షెల్‌ఫిష్ నుంచి తీసే మెరైన్ కొల్లాజెన్ వలన సీఫుడ్ అలర్జీ ఉన్నవారికి ప్రమాదం ఉంటుందని చెప్పవచ్చు. వీటిని ఉపయోగించడం వల్ల దురద, చర్మంపై దద్దుర్లు, గొంతులో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

### ప్రోటీన్ మోతాదు పెరిగే ప్రమాదం..

అలాగే తయారీ విధానం, ముడి పదార్థాన్ని బట్టి కొల్లాజెన్ సప్లిమెంట్లలో కొద్దిగా భారీ లోహాలు ఉండే అవకాశం ఉంది. మంచి బ్రాండ్లు భద్రతా ప్రమాణాలు పాటించినప్పటికీ, నాసిరకం ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరం కావచ్చు. అదే విధంగా కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల రోజువారీ ప్రోటీన్ మోతాదు పెరుగుతుంది. ఇది అందరికీ మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారికి లేదా ఇప్పటికే ఎక్కువ ప్రోటీన్ తీసుకుంటున్నవారికి ఇది ఒత్తిడిని కలిగించవచ్చు. ఇక చర్మం మెరుగుపడటం లేదా కీళ్ల ఆరోగ్యం కోసం కొల్లాజెన్ ఉపయోగపడుతుందని చెప్పినా, దీనికి సంబంధించిన శాస్త్రీయ ఆధారాలు మిశ్రమంగా ఉన్నాయి. కొంతమంది వ్యక్తులకు మాత్రమే స్వల్ప ప్రయోజనం కనిపించవచ్చు.